

ఏప్రిల్ 5 చలో ఢిల్లీని జయప్రదం చేయండి

మహబూబ్ నగర్ : కార్మిక కర్షకుల హక్కుల కోసం ఏప్రిల్ 5 లో జరుగు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి కోరారు. శుక్రవారం సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ముసాపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు వి కురుమూర్తి మాట్లాడుతూ 2023 ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం జంతర్ మంతర్ దగ్గర లక్షలాది మంది కార్మికుల చేత పెద్ద ఎత్తున ధర్నా మరియు ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. నాలుగు లేబర్ కోడులను, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం రాజు,అంగన్‌వాడి జిల్లా అధ్యక్షురాలు పుష్పలత, నాగమణి,ముసాపేట సెక్టార్ నాయకురాలు అరుణ,కేవీపీఎస్ ముసాపేట మండలం అధ్యక్ష కార్యదర్శులు నగన్న,వెంకట్రాములు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామ పంచాయతీ అంజమ్మ తండా లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి తదితరులు ఉన్నారు.



నిఖిత ఆత్మహత్య.. వీడని మిస్టరీ

- ర్యాగింగు, ఆత్మహత్యలతో గురుకులాలలో టెన్షన్
- అచ్చంపేటలో ర్యాగింగ్, మన్ననూర్‌లో ఆత్మహత్య
- విచారణలో అన్ని విషయాలు బయటకు వస్తాయి :ఆర్సీఓ వనజ
- ఆరోపణల దిశగా విచారణ చేస్తున్నాం : ఎస్పీ



గురుకులాలలో బాల, బాలికలకు భరోసా కరువైంది. వరుస ఘటనలతో ఉమ్మడి మహబూబ్‌గర్ గురుకుల విద్యాసంస్థల్లో ఎప్పుడేమి జరుగుతుందో తెలియక విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. కొద్దిరోజుల రోజుల క్రితం ఈ నెల ఐదున అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ర్యాగింగ్ పేరుతో జూనియర్ విద్యార్థులను సీనియర్లు పెట్టిన చిత్రహింసలు బహిర్గతమైన మరుసటి రోజే మార్చి ఆరున మన్ననూర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోని 7వ తరగతి విద్యార్థిని నిఖిత ఆత్మహత్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/అచ్చంపేట రూరల్

నిఖిత రీపోస్ట్‌మార్టం నివేదిక బహిర్గతమైతే తప్ప వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. నిఖిత ఆత్మహత్య పూర్వాపరాలు పరిశీలిస్తే అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. ముఖ్యంగా నిఖిత మరణం విషయంలో అదే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయునిపై ప్రధానంగా ఆరోపణలు వస్తున్నాయి. వివాహేతర సంబంధాలను చిన్నారి నిఖిత చూసినందు వల్లే వివాహేతర సంబంధం బహిర్గతం కాకుండా ఇరువురు ఉపాధ్యాయులు కావాలని నిఖితను ఉరివేసి చంపారనే ఆరోపణలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. నిశితంగా పరిశీలిస్తే కాని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

ముమ్మాటికి సిబ్బంది వైఫల్యమే

గురుకుల పాఠశాలలో చనిపోయిన నిఖిత విషయం వెలుగులోకి రాగానే మాకెలాంటి సంబంధం లేదని ప్రిన్సిపాల్ మొదలుకొని తరగతి గది ఉపాధ్యాయురాలు దాక తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రిన్సిపాల్ కార్యాలయానికి దాదాపు 10 అడుగుల దూరంలో సాయంత్రం 4,5 గంటల సమయంలోనే ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంటుంటే ఎందుకు నివారించ లేకపోయారనేది అనేది సర్వత్రా చర్చనీయాంశమైంది. అమ్మాయి ఆరోగ్యవంతంగా ఉండి, ఎలాంటి సమస్యలు లేకుండా ఆత్మహత్యకు పాల్పడేంత అవసరమేముందని పలువురు అంటున్నారు.

అనుమానాలపై బలం చేకూరుస్తున్న రీపోస్ట్‌మార్టం

నిఖిత ఆత్మహత్య చేసుకోగానే తూతూ మంత్రంగా పోస్ట్‌మార్టమ్ చేసి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. నిఖిత ఆత్మహత్యపై వచ్చిన వార్తలాధారంగా ఐద్వా, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, ప్రొఫెసర్ కాశీం, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనేక మంది నాయకులు అను మానాలు వ్యక్తం చేశారు. దీనితో ప్రభుత్వం రీపోస్ట్‌మార్టానికి ఆదేశాలిచ్చింది. నిఖిత ఉరి ప్రక్రియలో ఫ్యానును అందుకునే ఎత్తుకు నిఖిత ఎత్తు సరిపోకపోవడం మరియు రీపోస్ట్‌మార్టం జరిగిన తర్వాత నిఖిత శరీరంపై 7 ప్రదేశాలలో బలమైన గాయాలు ఉన్నట్టు తేలింది. దీనిపై ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ జరపాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.



నిఖిత మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి



బడుగు బలహీన వర్గాలకు చెందిన నిఖిత ఆత్మహత్యకు పాల్ప డిందని చెప్పడంలో అధికారుల వివక్ష వుంది. ఇది ము మ్మాటికీ మన్ననూర్ గురు కుల పాఠా శాల సిబ్బంది ప్రేరేపిత హత్యగానే పరిగణించాలి. నిఖిత ఆత్మ హత్యపై సమగ్ర విచారణ అనంతరం దోషులను కఠినంగా శిక్షించాలి.

జెట్టి ధర్మరాజు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు

నిఖిత ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం

మన్ననూర్ గురుకుల పాఠాశాలలో నిఖిత ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. ఆమె ఒత్తిడికి గురై చనిపోయిందని ప్రాథమికంగా తెలుస్తోంది. హత్య జరిగినట్టు ఆధారాలు ఇప్పటికి లభించలేదు. రీపోస్ట్‌మార్టం తర్వాత నిజానిజాలు బహిర్గతమౌతాయి.

ఆర్సీఓ వనజ

విచారణలో అన్ని విషయాలు బహిర్గతమవుతాయి



నిఖిత రీపోస్ట్‌మార్టమ్ నివేదిక వచ్చిన తర్వాత హత్య అనేది తేలితే నింది తులను గుర్తించి చర్యలు తీసుకుంటాం. మానవతా దృక్పథంతో నిఖిత కుటుం బానికి పోలీసు శాఖ తరపున రూ. 50 వేలు ఇస్తే రాజకీయం చేయడం బాధగా ఉంది. సోషల్ మీడియాలో వస్తున్న వివాహేతర సంబంధాలపై ఎలాంటి ఫిర్యాదులు మాకు అందలేదు.

పి. వీరబాబు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, అమ్రాబాద్

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 19 మంది కి జరిమానా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణంలో గురువారం శుక్రవారం రెండు రోజులపాటు డ్రగ్ అండ్ డ్రైవ్ నిర్వహించగా 19 మందిని పట్టుకొని జడ్జి ముందు హాజరు పరిచినట్లు ట్రాఫిక్ ఎస్ఐ అశోక్ తెలిపారు. ఈ ప్రక్రియ ట్రాఫిక్ సిబ్బంది నిరంతరం పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తారని తెలిపారు. శుక్రవారం 19 మంది వాహన చోదకులు పట్టుబడ్డారు వీరిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు నందు హాజరు పరచగా డి. నిర్మల జడ్జి ఇద్దరికి 4000/-,మరో ఇద్దరికి 3000/- 7 గురికి 2500/-, మరో 7 గురికి 2000/- మొత్తం 18 మందికి నగదు జరిమానాఒకరికి 2500/- రూపాయల నగదు జరిమానా 7 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. జిల్లా ప్రజలు మద్యం తాగి వాహనాలు నడిపి తమ జీవితాలను మరి ఎదుటి వారి జీవితాలను ప్రమాదంలో పడేయవద్దని తెలిపారు..

ఏబిజీవీబీ బ్యాంకు నిర్మాణం కోసం భూమి పూజ

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రం లోని హనుమాన్ నగర్ కాలనీ, తహసిల్దార్ కార్యాలయం ముందు గల ఏపీజీవీబీ బ్యాంకు స్థలంలో శుక్రవారం భవన నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బచ్చి రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు దాచని మహిపాల్ రెడ్డి, నరహరి, సత్తయ్య, సత్తయ్య, ఏపీజీవీబీ బ్యాంకు చైర్మన్ కె. ప్రవీణ్ కుమార్, మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ జి. సుభాస్, సీనియర్ మేనేజర్ టీఎస్. రంగారావు, సీనియర్ మేనేజర్ మెర్సి అంబటి, ఏపీజీవీబీ రాజాపూర్ బ్యాంకు మేనేజర్ అనూష, బ్యాంకు సిబ్బంది అధికారులు ఉన్నారు.

హమాలీలకు పని కల్పించాలి

నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

హమాలీలకు పని కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్. శుక్రవారం జడ్చర్ల మండలం బురెడ్డిపల్లి ఎడబ్ల్యుసి గోదాంలో పనిచేసే హమాలి కార్మికులు జడ్చర్ల ఎర్రగడ్డ దగ్గర ఉన్న ప్రభుత్వ గోదాముల దగ్గర ధర్నా నిర్వహించారు.మేము గత 22 సంవత్సరాలుగా ఎడబ్ల్యుసి గోదాం,లో దాదాపు 300 మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు.గోదాముని నమ్ముకొని మాకు గత ఆరు మాసాలు గా పని దొరకడం లేదు రెక్క ఆడితే గాని డొక్కాడని మా బతుకులు రోడ్డున పడ్డాయన్నారు. ప్రభుత్వ గోదాములైన సరే పనులు కల్పించాలని, పనులు లేక పస్తుల తో కాలం వెళ్లదీస్తున్నారని తక్షణమే గోదాం లో లోడింగ్ అన్లోడింగ్ పనులు కల్పించాలని మేనేజర్ కవితని కోరారు.కార్యక్రమంలో పడాల ఆంజ నేయులు ,శాస్త్రి పెంటయ్య ,కృష్ణయ్య ,రాము ,శ్రీనివాస్ రెడ్డి, దశరథం ,పాల్గొన్నారు.

నిత్యజీవిత సమస్యలను మానసిక శక్తితో ఎదగాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు నిత్యజీవితంలో వచ్చే సమస్యలను మానసిక శక్తితో ఎదురుకోవాలని ప్రముఖ మానసిక విశ్లేషకులు మసూద్ అలీఖాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక లుంబిని హైస్కూల్ లో మానసిక శక్తి - విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం అంశం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క మానసిక స్థాయిని, జ్ఞాపక శక్తిని ,అవగాహనా సామర్థ్యాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకొని ఆయన విశ్లేషణ పూర్వకంగా వివరించారు. కేవలం పరీక్షల కోసమే కాకుండా , నిత్యజీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ఏ విధంగా ఎదుర్కొనే పద్ధతులను వివరించారు. ప్రస్తుత సామాజిక నేపథ్యంలో విద్యార్థులు తమ జీవితాన్ని ఏ విధంగా రూపాంతరం చెందించుకొని, ఆదర్శ మతమైన పౌరులుగా ఎదగాలో సూచించారు. విద్యార్థులకు అనేక మానసిక ప్రక్రియల్ని వివరించారు . ఈ కార్యక్రమంలో లుంబిని డైరెక్టర్ కే. లక్ష్మణ్ గౌడ్, ప్రిన్సిపాల్ శ్వేతా సింఘ్, ఇంఛార్జి ప్రిన్సిపాల్ సారా మరియం, పాఠశాల అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మానసిక నిపుణులు శ్రీ మసూద్ అలి ఖాన్‌గారిని లుంబిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.

' నిఖిత ఆత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలి '

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అమ్రాబాద్ మండలం మన్ననూర్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న నిఖిత ఆత్మహత్యకు కారకులైన వారిని చట్టపకారం శిక్షించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అధ్యక్షులు జెట్టి ధర్మరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. గత నెల ఆరున నికిత ఆత్మహత్య చేసుకోవడం పట్ల వస్తున్న విమర్శలు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో పంచుకున్నారు. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య కొరవడిన సఖ్యత వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన మండిపడ్డారు. గత పక్షం రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తల ఆధారంగా ఇన్వెస్టిగేషన్ బృందం విచారణను వేగవంతం చేయాలని ఆయన కోరారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నికిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా బందుకు పిలుపునిస్తున్నామన్నారు. ఈ బందుకు పార్టీలకతీతంగా విద్యార్థులు మహిళలు యువత కార్మిక వర్గం భారీ ఎత్తున సంఘీభావం తెలుపాలని ఆయన పిలుపునిచ్చారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -గండీడ్

మండల పరిధిలోనిపెద్దవార్వాల్ గ్రామానికి చెందిన కటిక భారతి బాయి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.విషయంతెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్ క్లబ్‌ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపి,రూ. 5వేల ఆర్థికసహాయాన్నిఅందించారు.అదేవిధంగా ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపి,రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఈశ్వరయ్య గౌడ్,చెన్నారెడ్డి, కాశీనాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జడ్చర్లలో బీఆర్ఎస్ నాయకుల సమావేశం

మిడ్జిల్ : బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు జడ్చర్ల నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు కార్య కర్తల విస్తృత స్థాయి సమావేశం శనివారం ఉదయం 10.00 గంటలకు జడ్చర్లలోని చంద్ర గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

వికలాంగుల కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే

రాజాపూర్ : రాజాపూర్ మండలం అగ్రహారం పొట్లపల్లి గ్రామానికి చెందిన సరిత, బాలయ్య, దేవేందర్ అనే ముగ్గురు వికలాంగుల కుటుంబానికి అండగా ఉంటానని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అగ్రహారం పొట్లపల్లి గ్రామం నుంచి వస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వికలాంగులు పడుతున్న సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం తరపున 10 లక్షల రూపాయలు వచ్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంట జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, రైతుబంధు మండల అధ్యక్షులు అన్మగల్ల నర్సింలు, ఖదీర్ తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ- జడ్చర్ల

పట్టణంలో రోజురోజుకు చోరీలు చైన్ స్నాచింగ్లు జరుగుతుండడంతో ప్రతి ఒక్క దుకాణ సముదాయుడు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక సీఐ రమేష్ బాబు, వ్యాపారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జడ్చర్ల పట్టణం వ్యాపార పరంగా జనాభివృద్ధి పరంగా పెరుగుతుందని నిత్యం వేల సంఖ్యలో కొత్తవారు పట్టణానికి వచ్చి పోతున్నారని ఈ నేపథ్యంలో చోరీలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా దుకాణ సముదాయాల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారస్తులపై నిర్లక్ష్యంగా వివరించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని పట్టణం సుభిక్షంగా ఉండేందుకు సహకరించాలని కోరారు.

పౌష్టికాహారంతోనే బాలింతల ఆరోగ్యం

నవతెలంగాణ -మిడ్జిల్

సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయలు మొలికెత్తిన విత్తనాలను బాలింతలు గర్భవతులు తింటే ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడి సూపర్వైజర్లు కల్పన, సావిత్రి, అన్నారు. పోషణ పక్షం కార్యక్రమం భాగంగా శుక్రవారం మండలంలోని వాడియాల, అయ్యవారిపల్లి, మిడ్జిలు ,లాక్య తండా ,నాయకుని తండా, లింబే తండా, సింగం దొడ్డి కంచన పల్లి, గ్రామాలలోనీ అంగన్వాడి సెంటర్లలో గర్భవతులకు, బాలాంతలకు, కిశోర బాలికలకు, పోషకాహారాలపన అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు మిల్లెట్స్, పోటీలపై విద్యార్థులకు వ్యాచారచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి హెచ్ఎం నర్సింలు ఉపాధ్యాయులు విజయభాస్కర్, అంగన్వాడి టీచర్లు మైముద, మంజుల, లీలావతి, రంగమ్మ ,చంద్రకళ, పద్మ,యమ్మల్య, జంగమ్మ, ఆశా వర్కర్లు నర్మదా,పాల్గొన్నారు.

నేడు పెన్షనర్ల నిరసనలు

నవతెలంగాణ-మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై నేడు ధర్నా, నిరసన.ప్రదర్శనలను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కే రామదాసు బి నరసింహ పిలుపు ఒక ప్రకటనలు ఇచ్చారు. తెలంగాణ చౌరస్తాలు ఉదయం 10 గంటలకు డిమాండ్స్ డే నిర్వహించి కలెక్టర్‌కు మెమొరాండం అంద జేస్తామని తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

నవ తెలంగాణ- మిడ్జిల్

లైసెన్స్ లేకుండా నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసే చట్టపరంగా చర్యలు తప్పవని వ్యవసాయ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మిడ్జిల్ మండలం వెలుగొమ్ముల గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేశ్వరు పంట బుకింగ్ ఇన్స్పెక్షన్ కోసం రైతుల పొలాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.రైతులను రాబోయే వానాకాలం లో పత్తి విత్తనాలు లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద రైతులు కొనుగోలు చేయాలని కోరారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతునట్లు తెలిస్తే వెంటనే సంభదిత వ్యవసాయాధికారి చేపాలని సూచించారు. ఎరువులు విత్తనాలు ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరకే అమ్మాలని ఎవరన్నా అధిక ధరలకు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జి.సిద్ధార్థ, వ్యవసాయ విస్తరణ అధికారి అస్రా ఫాతిమా ఉన్నారు.

సర్పంచులకు గుర్తింపు తెచ్చిన సర్కారు మాది: మంత్రి



మహబూబ్ నగర్ : తెలంగాణ ఏర్పాటుకు ముందు మౌలిక వసతుల కల్పన ఏమాత్రం లేకపోవడం వల్ల గ్రామాలు మురికి కోపంగా ఉండేవని రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామ పంచాయతీలకు మహర్దశ పట్టిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సర్పంచులకు గుర్తింపుని తీసుకు వచ్చిన సర్కార్ తమదని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ రూరల్, హన్వాడ మండలాల పరిధిలో జాతీయ పంచాయతీ అవార్డులు (మండల స్థాయి) కైవసం చేసుకున్న ఉత్తమ గ్రామ పంచా యతీలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పురస్కారాలను ప్రదానం చేసే కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచులను మెమొంటోలు, సర్టిఫికెట్లను ప్రదానం చేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా హాజరైన సర్పంచులు పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు... రాష్ట్రం ఏర్పడడానికి ముందు ఉమ్మడి జిల్లాలో కేవలం 5 గ్రామపంచాయతీలో మాత్రం ట్రాక్టర్లు ఉండేవని తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్, ట్యాంకర్ ఏర్పాటు చేశా మన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠధామం ఏర్పాటు సహా మౌలిక వసతుల కల్పనలో ఊహించని ప్రగతి సాధించామన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో 20 ఉత్తమ గ్రామ పంచాయతీలను ప్రకటిస్తే... అందులో 19 తెలంగాణ రాష్ట్రానికి చెందిన గ్రామాలు ఉండడం గ్రామపంచాయతీలో మనం చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. కార్యక్ర మంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీపీలు బాలరాజు, సుధాశ్రీ రాఘవేందర్ గౌడ్, జడ్పీటీసీలు విజయలక్ష్మి రమణారెడ్డి, వెంకటేశ్వరమ్మ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు అనిత పాండు రంగారెడ్డి, లక్ష్మి మోహన్ నాయక్, ఎంపీడీవోలు ధనుంజయ గౌడ్, గోవింద్ రెడ్డి, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

హన్వాడ : హన్వాడ మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు 27 జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులు వచ్చాయని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తెలిపారు జాతీయ కేంద్ర బృందం 9 అంశాలను గ్రామాలలో పరిశీలించారు. వాటిలో సలోనిపల్లి బుద్ధారం రామన్నపల్లి పెద్దదర్పల్లి ఇబ్రహీంబాద్ నాగిని పల్లి మునిమోక్షం మాదారం అమ్మాపూర్ తాండ హన్వాడ వేపూరు కొనగట్టుపల్లి షేక్పల్లి దాచేపల్లి యారోన్పల్లి గ్రామాలకు వివిధ రంగాలలో జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం అందుకోవడం చాలా సంతోషకరమని ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు



గండీడ్: ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన 49 గ్రామపంచాయతీలో 27గ్రామపంచాయతీలు నేషనల్ పంచాయతీ అవార్డుకు ఎంపికయ్యాయి. 9 అంశాలలో మండల స్థాయి అవార్డులను ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి ప్రధానం చేశారు.మండల స్థాయి అవార్డులను సర్పంచులకు ప్రశంస పత్రాలు మరియు మెమెంటోను సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజకుమార్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీఈశ్వరయ్య గౌడ్,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, ఎంపీఓ శంకర్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీక్ లో బీజేపీ హస్తం: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్ల : తెలంగాణ వచ్చాక మనం సాధించుకున్న ప్రగతి అభివృద్ధి కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందని ఇందుకు నిదర్శనమే జాతీయస్థాయిలో వచ్చిన స్వచ్ఛత అవార్డులలో 90శాతం తెలంగాణ రాష్ట్రానికి రావడమేనని మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం జడ్చర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఎనిమిదేళ్లలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని గుర్తు చేశారు. గతంలో గ్రామాలలో కరెంటు త్రాగునీరు సమస్య రోడ్ల సమస్య వేధిస్తూ ఉండేదని తమ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త పంచాయతీ రాజ్ చట్టం అమలు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇటీవల రాష్ట్రంలో నిరుద్యోగులకు పేపర్ లీక్ తో తీవ్ర అన్యాయం జరిగిందని ఇలాంటి సంఘటనలు జరగకూడదు కానీ జరిగినందుకు చాలా బాధగా ఉందని ఇందుకు కారణం బిజెపి నాయకులేనని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య వివిధ గ్రామాల సర్పంచులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద లీడర్లమనే భావన వద్దు పార్టీ అభివృద్ధి ముద్దు: మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పార్టీలో పెద్ద లీడర్లు అన్న భావన వదిలి పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సాధారణ కార్యకర్తల మేము కూడా ఇంటింటికి తిరిగి పార్టీ కోసం పని చేయాలా మేం పెద్ద లీడర్లమనే భావన పక్కన పెట్టి ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జేజేఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. పెద్ద నాయకుడి నుంచి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ వారి పరిధిలో ఉండే ప్రజల కోసం కష్టపడి పని చేస్తే జనం నీరాజనాలు పలుకుతారని మంత్రి తెలిపారు. పార్టీ నేతలు కార్యకర్తలు ఏ బాధ్యతలు నిర్వర్తించిన అంకితభావం ఓపికతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పరిశీలకుడు ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, డిసిసిబి వైస్ చైర్మన్ కొరమోని వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివరాజు, వినోద్, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, కౌన్సిలర్లు, పార్టీ వార్డు ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ పాదయాత్రకు ఎమ్మెల్యే సంఘీభావం

జడ్చర్ల : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలంటూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల మహా సంగ్రామ పాదయాత్రకు జడ్చర్ల ఎమ్మెల్యే డా. సి.లక్ష్మారెడ్డి సంఘీభావం తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 5వ తేదిన అలంపూర్ నుండి మొదలైన మాదిగల సంగ్రామ పాద యాత్ర శుక్రవారం జడ్చర్లకు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిగ్నల్ గడ్డపై గల అంబేద్కర్ విగ్రహానికి జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్యతో కలిసి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ర్యాలీలో పాల్గొన్నారు.అంతకు ముందు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోని యాదగిరి మాదిగ మాట్లాడుతూ ఈ మాదిగల సంగ్రామ పాదయాత్ర వచ్చేనెల 3వ తేదీ వరకు శంషాబాద్ చేరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజు మాదిగ, కో కన్వీనర్ వినోద్ మాదిగ, సీనియర్ నాయకులు దగ్గుల బాల రాజు మాదిగ, మిడ్జిల్ మండల కన్వీనర్ సురేష్ కుమార్ మాదిగ, రాజాపూర్ మండల అధ్యక్షులు నరిగె యాదయ్య మాదిగ, పెరుమాళ్ళ జంగయ్య మాదిగ, దగ్గుల నాగేష్ మాదిగ, చెన్నకేశవులుమాదిగ, కుర్మయ్యమాదిగ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొంగలి నాగరాజు, బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులు మంజూరు చెయ్యాలి

మహబూబ్ నగర్ : ఈ కుబేరలో ఉన్న పెండింగ్ బిళ్ళని మంజూరు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్త కలెక్టర్ కార్యాలయం దగ్గర ఉన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు విడుదల చేయాలని, సప్లిమెంటరీ వేతనాలు పిఆర్సి బకాయిలు, మెడికల్ రియాంబర్స్మెంట్, సెలవు వేతనాలు, పెన్షనరీ బకాయిలు టిఎస్జిఎల్ఐ,జీపిఎఫ్ క్లైములు మరియు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉపాధ్యాయుల వేతనాలు తదితర పెండింగ్ బిల్లులన్నింటిని మార్చి 31 లోగా క్లియర్ చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మహబూబ్ నగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ దగ్గర ఉన్న డిటిఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ నాయకులు ఎస్. వెంకటేష్, కె.రవికుమార్, ఎస్.వెంకటేశ్వర్లు, ఆదిత్య మెహమూద్, నవీన్ గార్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు నెల మొదటి తేదీన చెల్లించాల్సిన వేతనాలు ప్రతినెల 15వ తేదీన వరకు ఎప్పుడు వస్తాయో అని ఎదురు చూడాల్సి వస్తుందని, ఉపాధ్యాయుల సప్లిమెంటరీ వేతనాలు పిఆర్సి బకాయిలు సెలవు వేతనాలు పెన్షనరి బకాయిలు, మెడికల్ రియాబర్స్మెంట్, టీస్ జి.ఎల్. ఐ., జి.పి.ఎఫ్.క్లైములు తదితర పెండింగ్ బిల్లులు ట్రెజరీల్లో ఆమోదం పొందినప్పటికీ గత ఏడు నెలలుగా సంబంధిత ఉపాధ్యాయుల ఖాతాల్లో నిధులు జమ కాలేదని మరికొన్ని బిల్లులు సంవత్సరం పైగా పెండింగ్లో ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు పదేపదే ప్రాతినిత్యాలు చేస్తున్నప్పటికి బిల్లులు మంజూరు కావడంలేదని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించబడలేదు.తక్షణమే పెండింగు బిల్లులను విడుదల చేయాలని లేని పక్షంలో ఈనెల 28వ తేదీన రాష్ట్ర కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఎస్.కిష్టయ్యాపి ఉమాదేవి, శ్రీశైలం, రవీందర్ గౌడ్ రవీందర్ గౌడ్ వెంకటేశ్వర్లు నారాయణమ్మ, భాస్కర్, మన్యం, అజయ్, హేమంత్ కుమార్, వెంకటయ్య, శంకర్ బాబు, నాగరాజు,జయంతి, కథలయ్య,శాంతకుమారి, సుదర్శన్, వామన్ కుమార్ పాల్గొన్నారు.

వీవీ ప్యాట్ల స్కానింగ్ భద్రతను పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా ఎన్నికల సంబంధించిన వి వి ప్యాట్ల స్కానింగ్ , భద్రతను పకడ్బందిగా చేయాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆదేశించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోధామును తనిఖీ చేశారు. వి వి ప్యాడ్స్ లు భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు వచ్చిన వీవీ ప్యాడ్స్ ను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో చెక్ చేసి ఈవీఎం గోదాములో భద్రపార్చాలన్నారు.. ప్రధాన ఎన్నికల సంఘం మరియు ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ హైదరాబాదు వారి ఆదేశానుసారం వి వి ప్యాడ్స్ హైదరాబాద్ ఈసీఎల్ నుంచి జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ,ఆర్డిఓ పద్మావతి యం. ఆర్. ఓ. రాజేందర్ గౌడ్, రమేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు సిఆర్‌బిఎన్‌పై జిల్లాస్థాయి ఆఫ్ సైట్ మార్క్ ఎక్సైజ్ కార్యక్రమం

వనపర్తి : పాలిటెక్నిక్ కళాశాల వనపర్తిలో 2022-23 సంవత్సరానికి గానూ సి ఆర్ బి ఎన్ పై జిల్లా స్థాయి ఆఫ్‌సైట్ మాక్ ఎక్సైజ్ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం హాజరవుతారని ఎన్‌సీ సి విద్యార్థులు,ఆర్డీవో, తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్, ఫైర్, హెల్త్ బృందాలు జిల్లా అధికారులు పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

వనపర్తి : ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందు కు ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76, 118 ప్రభుత్వ జి.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడుభూములు, తెలంగాణ కు హరితహారం, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఇంటర్ పదవ తరగతి పరీక్షలు, ఐడిఓసి పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. లిఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఐ డి ఓ సి వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. కంటి వెలుగు అంశం పై రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 86.5 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి 14.23 లక్షల రీడింగ్ కళ్ళద్దాలను పంపిణీ చేశామని, 10.37 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్ చేయగా,



జిల్లాలకు 5 లక్షలకు పైగా ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు చేరాయని సీఎస్ తెలిపారు. జిల్లాలకు చేరిన ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాలను త్వరితగతిన లబ్ధిదారులకు వారి ఇంటి వద్ద అందించే విధంగా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎస్ సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళ కేంద్రాలపై ప్రజలలో మరింత విస్తృత ప్రచారం కల్పించాలని, రిఫరల్ ఆసుపత్రిలో అవసరమైన వసతులు కల్పిస్తున్నామని, మహిళలకు పూర్తి చికిత్స ప్రాధాన్యతతో ఉచితంగా అందిస్తామని అన్నారు. భూముల క్రమబద్ధీకరణ అంశానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 58, 59, 76, 118 లకు సంబంధించి పురోగతి పై సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 సంబంధించి పెండింగ్ పట్టాలను మార్చి చివరి నాటికి పంపిణీ పూర్తి చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కు సంబంధించి క్రమబద్ధికరణ రుసుము వసూలు చేసి పట్టాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 76 కు సంబంధించి పెండింగ్ లో ఉన్న రుసుంను వసూలు చేసి పట్టాల పంపిణీ మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని సీఎస్ పేర్కొన్నారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు నిర్వహించు 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, 4 లక్షల 94 వేల 620 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని, 6 పేపర్లు పరీక్షలు ఉంటాయని, ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని, కాంపోజిట్ సైన్స్ పరీక్ష మాత్రం 9.30 నుంచి 12.50 వరకు ఉంటుందని, దీని పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రశ్న పత్రాల రవాణా, వాటి స్టోరేజ్, పరీక్షా కేంద్రాల్లో వసతుల కల్పన మొదలగు ఏర్పాట్లు కలెక్టర్ పర్యవేక్షించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్.డి.ఓ. పద్మావతి,ఫారెస్ట్ అధికారి,అన్ని జిల్లా శాఖ అధికారులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

వనపర్తి : టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు శుక్రవారం పట్టణంలో ప్రపంచ టీబీ డే సందర్భంగా వైద్యశాఖ ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు అనంతరం పాలిటెక్నిక్ కళాశాల ర్యాలీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ టీబి వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధి కాదని నివారించగలిగే వ్యాధిగా నిర్ధారించి కేవలం చికిత్స తోనే నివారించవచ్చని అన్నారు దగ్గు ఉన్న వ్యక్తిని గుర్తించు రక్త గళ్ళ పరీక్షలు నిర్వహించాలని టిబి వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే ఆరు మాసాల పాటు ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేస్తుందని తెలిపారు. అంతేగాక నెలకు రూ. 500 చొప్పున ఆరు మాసాల పాటు రోగికి అందజేస్తారని తెలిపారు. ఏఎన్ఎంలు ఆశాలు గ్రామాలలో పర్యటించి టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్స అందే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్. డి. ఓ. పద్మావతి,డిఎంహెచ్ఓ రవిశంకర్ ఏవో సాయినాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,అధికారులు,ఏఎన్ఎంలు ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వనపర్తి : వనపర్తి పట్టణంలోని తాళ్ళచెరువు దగ్గర నియోజకవర్గంలోని అన్ని మండలాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మరియు నియోజకవర్గంలోని టిబి వ్యాధిగ్రస్థులకు పౌష్టిక ఆహార కిట్లను గౌరవ వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం సాయంత్రం ఐదు గంటలకు చెక్కులను అందజేస్తారని బి ఆర్ ఎస్ మీడియా సెల్ తాలూకా కన్వీనర్ నందిమల్ల శ్యాం కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం రంజాన్ ఉపవాసాల సందర్భంగా మంత్రి తరపున ముస్లిం సోదరులకు తాళ్లచెరువు కట్ట మీద ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దేవరాజు రామకృష్ణారావు జ్ఞాపకార్థం ఫ్రిడ్జ్ వితరణ

వనపర్తి : వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో ప్రముఖ న్యాయవాది డి. కిరణ్ కుమార్ తన తండ్రి దేవరాజు రామకృష్ణారావు జ్ఞాపకార్థం పదివేల విలువైన కూల్ వాటర్ ఫ్రిడ్జ్ ను కోర్టుకు వితరణ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో వారు ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయ వాదులు మోహన్ కుమార్, భరత్ కుమార్, మోహన్ కుమార్ యాదవ్, చంద్రశేఖర రావు, తిరుపతయ్య గౌడ్, డి వెంకటేష్, శ్రీనివాస చారి, నాగ మల్లయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గానికి నామినేషన్ల ప్రక్రియ పూర్తి

వనపర్తి : వనపర్తి న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గానికి నామినేషన్ల ప్రక్రియ ను ఎన్నికల అధికారులు కే వెంకటరమణ, డి అశోక్ రావులు శుక్రవారం ప్రకటించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్ష పదవికి రెండు నామినేషన్లు దాఖలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. న్యాయవాదులు మున్నూరు రవీందర్, సి మోహన్ కుమార్ యాదవులు పోటీపడుతున్నట్లు తెలిపారు. కార్యవర్గంలోని రెండు ఉపాధ్యక్ష పదవులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు అయిందని తెలిపారు. ఈ పదవికి డి కృష్ణయ్య కె అనంతరాజులు నామినేషన్లను దాఖలు చేసినట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి పదవికి ఎన్ బాలనాగయ్య నామినేషన్ వేయగా సహాయ కార్యదర్శి పదవికి ఎండి మహమూద్మి, బి శ్రీనివాసులు తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. లైబ్రరీ సెక్రెటరీ పదవికి ఎం కృష్ణయ్య నామి నేషన్ దాఖలు చేయగా క్రీడల సెక్రటరీగా ఎన్ రామ్ దూళి నామినేషన్ వేసినట్లు తెలిపారు. ట్రెజరర్ పదవికి ఎం ఆంజనేయులు లేడీ రిప్రజెంటేటివ్ గా జె జయలక్ష్మి తమ నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. ఈసీ మెంబ ర్లుగా ఎన్ రాజు, ఎండి ఖలీల్ పాషా, పి రవీందర్ రెడ్డి, కే ప్రవీణ్ కుమార్, ఎం రఘు లు తమ నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ఆత్మకూరు : మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో శుక్రవారం ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 76 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ సింధుజ, మండలపరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ,మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు కోటేశ్వర్ ,సింగల్ చైర్మన్ గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్ రెడ్డి, జెడ్పిటిసి శివరంజని, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, చెక్కుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

బీసీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1 ప్రిలిమ్స్ కు ఉచిత శిక్షణ

వనపర్తి రూరల్ : బీసీ స్టడీ సర్కిల్ జోగులాంబ గద్వాల్ ఆధ్వర్యంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఉచిత కోచింగ్ కొరకు జోగులాంబ గద్వాల వనపర్తి జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత యువకులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి ప్రవీణ్ ఒక ప్రకటన తెలిపారు ఆసక్తిగల అభ్యర్థులు జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఉచిత కోచింగ్ ఇవ్వబడుతుందని అభ్యర్థులు స్టడీ సర్టిఫికెట్స్ కులం ఆదాయం సర్టిఫికెట్లతో ఈ నెల 28 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మిగతా వివరాల కొరకు బీసీ స్టడీ సర్కిల్ మొదటి రైల్వే గేట్ దగ్గర టి టి ఎస్ బిల్డింగ్ నందు ఆఫీస్ వేళలో సంప్రదించగలరు ఫోన్ నెంబర్ 08546 293022,9908560268 ను సంప్రదించగలరు.

పెబ్బేరు సంత వేలం పాట వాయిదా....

పెబ్బేరు: తెలంగాణ రాష్ట్రంలోనే ప్రఖ్యాతగాంచిన పెబ్బేరు సంత స్థలాన్ని ఆక్రమిస్తే సహించేది లేదని,సంత పరిరక్షణ సమితి నాయకులు హెచ్చరించారు. శుక్రవారం పెబ్బేరు పురపాలక కార్యాలయం లో సంత వేలం పాట ను మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఏడాది కంటే. ఈసారి అప్సెట్ ప్రైస్ ఎక్కువగా విధించారని గుత్తేదారులు వాపోయారు. ఇప్పటికే సంత కొనసాగుతున్న క్రమంలో లాభాలు రావడం లేదని అధికారులు దృష్టి కి తెచ్చారు. ఈనెల 26న బందుకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలయ పరిరక్షణ సమితి నాయకులు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మున్సిపల్ కమిషనర్ గా శ్రీనివాస్

కొత్తకోట: కొత్తకోట మున్సిపాలిటీ కమిషనర్ గా శ్రీనివాస్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ సచివాలయంలో విధులు నిర్వహిస్తు ప్రమోషన్ ద్వారా కొత్తకోట మున్సిపల్ కమిషనర్ గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తకోట మున్సిపాలిటీని అన్ని విధాలుగా అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ తో కలిసి అభివృద్ధి చేస్తామన్నారు.

గణపురంలో హాత్ సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ఖిల్లా గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాయ్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యాత్రకు మాజీ ఎమ్మెల్యే జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్ లకు 500 లకె అందజేస్తామని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు 15వేల రూపాయలు ఇస్తామని భూమిలేని ఉపాధి కూలీలకు ప్రతి ఏడాదికి 12000 ఇస్తామని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వికలాంగుల సంఘం అధ్యక్షుడు గంజాయి రమేష్ ,ఎంపీటీసీ విజయలక్ష్మి, కృష్ణయ్య యాదవ్, యన్ఎ స్ యు ఐ ,రోహిత్ వెంకట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి వెంకట్ రాముడు గౌడ్ నరేందర్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి బాలరాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం తగదు: సీపీఐ(ఎం)

వనపర్తి : ప్రజాస్వామిక భారతదేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలపై ఉంటుందని, అలాకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వాలే నిర్వీర్యం చేయడం తగదని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర ముందస్తు సన్నాహక సమావేశాల్లో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. సీపీఐ(ఎం) జిల్లా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ముఖ్య ఉపన్యాసం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న జనచైతన్య యాత్రలో భాగంగా ఈనెల 28వ తేదీన వనపర్తి జిల్లాకు చేరుకోనుందని, జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో ఏర్పాటు చేసే బహిరంగ సభను విజయవంతం చేయాలని, బిజెపి మినహా ఇతర



రాజకీయ పక్షాలతో మద్దతు కోరుతూ ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1990లో అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక, సరళీకరణ విధానాలు దేశాన్ని ఆగాదాల్లోకి నెట్టేస్తాయని ఆనాడే వామపక్షాలు అనేక పోరాటాలు చేశాయన్నారు. అప్పటి పాలకులు ప్రతి పక్షాలు పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఆనాటి ఆర్థిక సరళీకరణ విధానాలను నేడు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు. .మనువాదం కార్పొరేటీకరణలతో ప్రజాస్వామ్య దేశానికి జరిగే నష్టం పై ప్రజలను చైతన్యం చేసే ందుకే సిపిఎం యాత్రలు చేపడుతోందని వివరించారు.

యాత్రకు సంపూర్ణ మద్దతు : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జనచైతన్య యాత్రకు భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున జిల్లాలోనూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని టిఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బాబా, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా, టిఆర్ఎస్ నాయకులు గులాం ఖాదర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. దేశంలో వేగంగా చోటుచేసుకుంటున్న మత ఘర్షణలను అదుపు చేయాలంటే బిజెపిని నిలువరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ దేవేందర్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు సాయిలీల, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోషా, డివైఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ జి మహేష్ పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

వీపనగండ్ల : విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర బృంద పరిశీలన అధికారి చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని వీపనగండ్ల కల్వరాళ్ల ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర బృందం సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్ భాషా గణిత సామర్థ్యాల సాధనలో భాగంగా రాష్ట్ర బృందం రికార్డులను రిజిస్టర్ లను జరిగింది బోధన ప్రణాళికలను విధిగా అమలు చేయాలన్నారు బోధనాభ్యాస సామాగ్రి భోజన అంశానికి తగిన విధంగా వాడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బృందం పరిశీలన అధికారి జగదీశ్వర్ రెడ్డి వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి శ్రీనివాసులు, మంజులాదేవి, కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కొత్తకోట : కొత్తకోట మండలం రామనంతపురం, కనిమెట్ట, బుత్కుర్ గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5వేల చొప్పున 20వేలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, సర్పంచ్ ఉషన్న తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

వీపనగండ్ల : సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేద ప్రజలకు వరం లాంటిదని వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి అన్నారు వీపనగండ్ల గ్రామానికి చెందిన ఎత్తం బాలకృష్ణ తండ్రి నరసింహ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మంజూరైన 23,500 చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా గోపాల్ దీన్నే సర్పంచ్ విజయ్ కుమార్ కల్వరాల సర్పంచ్ రఘునాథ్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యురాలు మౌలానాబి పంపిణీ చేశారు కార్యక్రమంలో రాఘవేంద్ర రెడ్డి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

వనపర్తి : ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న పిల్లలను వెంటనే మంజూరు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మధ్యాహ్నం వనపర్తి డిటిఓ జిల్లా ఎదుట ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం జిల్లా ఖజానాధికారి విజయసారధికి మెమోరాండంను అందజేశారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు ఎస్.రవిప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య, ఏసోప్, మద్దిలేటి, చిన్న రాములు కొంకల వెంకటనారాయణ,మద్దిలేటి, నాయకులు రాజారాం ప్రకాష్, బి.వెకటేష్, శ్రీనివాస్ గౌడ్, తిమ్మప్ప, హన్మంతు, నారాయణ,శాంతన్న,శివారెడ్డి,లక్ష్మణ్ గౌడ్, రంగస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి 1100 దళిత బంధు యూనిట్లు ఎమ్మెల్యే

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో శుక్రవారం భారత రాష్ట్ర సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం చర్చ సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ. దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఖర్చు చేసే రాష్ట్ర ఒక తెలంగాణ అని పుట్టుక ముందు నుండి చచ్చి నాక కూడా పైసలు ఇచ్చే ప్రభుత్వం ఈ తెలంగాణ ప్రభుత్వమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం సమన్వయ సమితి సభ్యులు సుచరిత ,మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు కోటేశ్వర్ ,జెడ్పిటిసి శివ, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ నూతన కమిషనర్ ను ఘన సన్మానం

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటి నూతన కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టి మున్సిపల్ చైర్మన్ నివాసానికి విచ్చేసిన శ్రీనివాసులుకు మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండా రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,ఖాజా మైనోద్దిన్, చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి,హెూటల్ రాములు యాదవ్, ఎరుకలి తిరుపతయ్య, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, సుజాత అద్వాని శ్రీను,తహేసీన్ వహీద్ అలీ, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ శంకర్ యాదవ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి,సీనియర్ ఉన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలి : సీపీఐ(ఎం)



ఆత్మకూరు : ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు,ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) మదనాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా మదనపురం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సమా వేశంలో హాల్లో జరిగిన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి గారికి కలిసి ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఎస్‌రాజు, నాయకులు వెంకట రాములు, వెంకటేష్ ,చిన్నయ్య, చిరంజీవి, మనివర్ధన్, కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రపంచ క్షాయా దినోత్సవ సదస్సు

పెబ్బేరు :

పెబ్బేరు మండలం పరిధిలో కొత్త సూగూరు గ్రామంలో మార్చి 24 ప్రపంచ క్షయా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గ్రామ సర్పంచ్ జూదం వెంకటేష్ అధ్వర్యంలో వేడుకలు నిర్వ హించారు. కార్యక్రమంలో అను రాధ, కార్యదర్శి యాదగిరి, ఆశ వర్కర్లు నాగమణి, భారతి, అంగన్వాడీ టీచర్లు స్వరూపరాణి, మంజుల, రాజు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

పంచాయతీ పురస్కారాల ప్రధానం

ఆత్మకూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాలలోనీ మండల స్థాయిలో, నిరంతర అభివృద్ధి ఉపాధ్యాయ నిరంతర పంచాయతీ పురస్కారాలు 2021బి 22 ,బహుమతి ప్రధానోత్సవం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆయా గ్రామాల సర్పం చులకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు బహుమతి ప్రధానోత్సవం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, జెడ్పిటిసి శివరంజని,గాడి లక్ష్మీనారాయణ, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం వీపనగండ్ల సర్పంచ్ నరసింహారెడ్డి ఎంపిటిసి భాస్కర్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ, వల్లభాపురం సర్పంచ్ రవీందర్ రెడ్డి గోపాల్ దీన్నే సర్పంచ్ విజయకుమార్ కల్వరాల సర్పంచ్ తూముకుంట సర్పంచ్ మానస ఆ గ్రామాల సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు అందుకున్నారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు కవిత భాస్కర్ రెడ్డి సర్పంచులు అంజయ్య నాయక్ నాయక్ జయసుధ పంచాయతీ కార్యదర్శులు నరేష్ రాజు నాయక్ పాల్గొన్నారు

పాన్‌గల్ : పచ్చదనం పరిశుభ్రం సంబంధించిన అంశంపై ఎంపికైన తెల్లరాళ్లపల్లి తాండ అవార్డును అందుకున్న గ్రామ సర్పంచ్ శాంతమ్మ కార్యదర్శి నర్మదాకు అభినందనలు గ్రామ ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీడీవో ,ఎంపీ ,గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
శనివారం 25 మార్చి 2023



కార్మికులకు వేతనాలు అందించాలని వినతి..

వెల్దండ: గ్రామపంచాయతీలలో కార్మికులుగా పనిచేస్తున్న వారికి వెంటనే జీతాలు అందించాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఎస్సీ మోర్చ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు వెల్దండ మండల అధికారికి శ్రీనివాస్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పారిశుద్ధ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలని వారు కొరారు. సకాలంలో జీతాలు రాక కార్మికుల కుటుంబలూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వీరులో ఎక్కువ శాతం మంది షెడ్యూల్ క్యాస్ట్ సంబంధించిన వారేనని ఆయన అన్నారు. జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు కురిమిద్దె యాదగిరి, రాజేందర్ రెడ్డి, మల్లేష్, శ్రీశైలం, విష్ణు, శివ, కొండల్, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, వెంకటయ్య, యాదయ్య, ఉమేష్,పెద్దయ్య, సైదులు, అనిల్ ఉన్నారు.

పోషకాహారం పై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ - తిమ్మాజిపేట

పోషకాహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలపై సామాజిక విజ్ఞాన కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం అవగాహన కల్పించారు. మండల పరిధిలోని అవంచ గ్రామంలో సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో గర్భం, వృద్ధాప్యం, మధుమేహం ఇతర పరిస్థితుల వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి నాయక్, సర్పంచ్ అజయ్ రావేప్ విద్యార్థులు పాల్గొన్నారు.

మొలక గింజలతో రక్తహీనత దూరం

• సూపర్ వైజర్ నిర్మల



నవతెలంగాణ -బల్మూరు

చిరుధాన్యాలను మొలక కట్టి ఆహారంగా తీసుకోవడంతో కిషోర్ బాల బాలికల్లో రక్తహీనత దూరమవుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో చిరుధాన్యాలు రక్తహీనత అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిరుధాన్యాలైన పెసర్లు, ఉలవలు, రాగులు, వేరుశనగ, జొన్నలు, సజ్జలు వంటి మన పరిసర ప్రాంతాల్లో లభ్యమయ్యే చిరుధాన్యాలను మొలకలుగా కట్టి ఆహారంగా తీసుకున్నట్లయితే బాలబాలికల్లో రక్తహీనతను నివారించవచ్చని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ.. రక్తహీనత ఉన్న విద్యార్థులు క్రమం తప్పకుండా ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు సూచించిన విధంగా తమకు అందుబాటులో ఉన్న చిరుధాన్యాలను మొలకలు కట్టి ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ సూపర్వైజర్ భారతి, స్థానిక అంగన్వాడీ టీచర్లు జయప్రద, శ్రీదేవి, సునీత, నీలాబాయి, ఆశాకార్యకర్త తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -బిజినాపల్లి

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో రవాణా రంగకార్మికుల జీవన పరిస్థితులపై సర్వే చేశారు. ప్రధానంగా ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడంలో డ్రైవర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాగే సరుకుల రవాణా అత్యధిక భాగం రోడ్డు మార్గం ద్వారా పట్టణ కేంద్రాల్లో మండల కేంద్రాల్లో కనీసం ఆటోలు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలం లేకపోవడం రవాణా రంగ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి ఉన్న చిన్న చిన్న ఆస్తులు కుదువ పెట్టి ఆటోలు కార్లు జీపులు కొనుగోలు చేసి వాటిని నడుపుతూ డ్రైవర్ పనిని ఉపాధి చేసుకొని జీవిస్తున్నారు నేడు వ్యవసాయ రంగంలో ట్రాక్టర్లు ప్రోక్ లైనర్లు వంటి వినియోగం పెరగడంతో దేశ ఆర్థిక వ్యవస్థలోనే కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఆంజనేయులు, రాములుగౌడ్, కృష్ణ, పర్వతాలు, హనుమంతు, సుధాకర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



తాడూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన రెండవ విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. కంటివెలుగును ప్రతిఒక్కరూ వినియోగించు కోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, హెల్త్‌అసిస్టెంట్ శ్రీనివాసులు, శ్రావణ్, శారదా, ఏఎన్ఎం అనురాధ, పారిజాత, ఆశ కార్య కర్తలు నాగమణి, వెంకటేశ్వరమ్మ, పద్మజ పాల్గొన్నారు.

వంగూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన రెండవ విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొమ్ము లక్ష్మమ్మ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం పీపీ భీమమ్మ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు అంకూరి ఆంజనేయులు జిల్లా కో - ఆప్షన్ సభ్యులు హమీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతకుంట్ల సైదులు, లాలు యాదవ్ వార్డు సభ్యులు కామటి సైదులు, కేశమోని రాజు,కాలే మణెమ్మ, వంగ వాణి, దాసరి లక్ష్మమ్మ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ సీహెచ్‌వో సుధాకర్ ఏఎన్ఎం వెంకటమ్మ ఆశావర్కర్లు, నాయకులు కొమ్ము వెంకటేష్, కోట్ల మల్లయ్య, కొమ్ము ముఖేష్, విష్ణు, కాలే సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తెలుగుదేశం కరపత్రాలు

• అచ్చంపేట ఇన్‌చార్జి మోపతయ్య

నవతెలంగాణ- బల్మూరు

రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ టి. మోపతయ్య ఆధ్వర్యంలో మండలం పరిధిలోని జినుకుంటలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలియజేశారు. ఈ సందర్భంగా 25మంది యువకులు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ టి.మోపతయ్య, నాయకులు ఆర్. కాశన్న, మల్లేష్ ముదిరాజ్, శ్రీశైలం, నిరంజన్‌బాబు, సత్యం పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్



నవతెలంగాణ- మిడ్జిల్

మండల పరిధిలోని అయ్యవారిపల్లి, మిడ్జిల్, సింగందొడ్డి, లాక్యతాండ, నాయకునితాండ, లింభ్యతాండ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పాఠశాల వద్ద విద్యార్థులకు వ్యాసరచనపోటీలు, పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ హ్యాండ్‌వాష్‌లపై విద్యార్థులకు పలుసూచనలు చేశారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు కల్పన, సావిత్రి, అంగన్‌వాడీ టీచర్‌లు రంగమ్మ, నీలావతి, మంజూల, పద్మ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

వెల్దండ: మండల పరిధిలోని రావిచెట్టు బాయి తండాకు చెందిన తార్య నాయక్ పేరిట మంజూరైన రూ. 50 వేల సీఎం సహాయ నిధి చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గార్ల కుమార్, ఉబ్బుల గట్టు తండా నాయకులు శివ లాల్ నాయక్, గణేష్ నాయక్, చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి



నవ తెలంగాణ -వంగూరు

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బయలుదేరిన జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాన జన చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాల్లో ప్రారంభమైన జనచైతన్య బస్సు యాత్ర మన జిల్లాకు 28న కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఈ ప్రాంతం నుంచి రైతులు వ్యవసాయ కూలీలు మహిళలు కార్మికులు, విద్యార్థులు నిరుద్యోగులు హాజరై జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ యాత్రకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. బండపల్లి శివరాముల, హమాలి సంఘం నాయకులు గెలువయ్య,కృష్ణయ్య, రాముడు,గజిని, బాలనారాయణ, పర్వతాలు, శ్రీను పాల్గొన్నారు.

బిజినేపల్లి: బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరే కిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు పిలుపునిచ్చారు. ఈ నెల 17 నుంచి 29 వరకు జరిగే జన చైతన్య బస్సుయాత్రల గోడ పత్రి కలను శుక్రవారం మండలకేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ అమిత్‌షాల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలను కట్టబెడితే ప్రజలపై భారాలను మోపుతూ 23 కోట్ల మందిని పేదలుగా దేశంలో చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 28న మండల కేంద్రంలో నిర్వహించే కార్నర్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అశోక్, రామయ్య, మండల కార్యదర్శి హన్మంతు, సుధాకర్, మల్లేష్ పాల్గొన్నారు.

బల్మూరు: కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బయలుదేరిన జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట జన చైతన్యయాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాల్లో ప్రారంభమైన జనచైతన్య బస్సుయాత్ర మన జిల్లాకు 28న సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని, ఈ ప్రాంతం నుండి రైతులు వ్యవసాయ కూలీలు మహిళలు కార్మికులు, విద్యార్థులు నిరుద్యోగులు పెద్దఎత్తున తరలివెళ్లాలని జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ యాత్రకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా పెట్టుబడిదారులకు అమ్మి వేయడం దుర్మార్గమన్నారు. రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వాన్ని దేశంలో అధికారంలోకి రాకుండా నియంత్రించడం కోసమే కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేస్తూ యాత్ర మన జిల్లా కేంద్రానికి వస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఎండీ లాల్‌మమ్మద్, ఆంజనేయులు, ఎండీ భారీమమ్, బాబర్, వెంకటయ్య బాలయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : సీపీఎం ఆధ్వర్యంలో జరిగే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్యనాయక్ అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ధరలు పెంచి ప్రజలపై అనేక భారాలు మోపుతుందన్నారు. ప్రజలపై భారాలు మోపి ఆదానీ అంబానీలకు లక్షల కోట్ల రూపాయలను నరేంద్ర మోడీ మాఫీ చేస్తున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వ పాలనపై ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు పెట్టి జైల్లో పంపిస్తున్నారని అన్నారు. ఈ నెల 28న జరిగే నాగర్‌కర్నూల్‌లో జనచైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నడింపల్లి సీపీఎం నాయకులు చింతల కృష్ణయ్యరాజు, రవీందర్, మహిళలు స్వప్న, సునీత, కలాం, మార్కెట్ హమాలీలు బలరాం, దుర్గయ్య శ్రీను, గాంస్య, మంగ్య, బాలునాయక్, మల్లయ్య పాల్గొన్నారు.

తాడూరు: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ బయ లుదేరిన జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కాశన్న అన్నారు. నిజామాబాద్ జిల్లాల్లో ప్రారంభమైన జనచైతన్య బస్సుయాత్ర మన జిల్లాకు 28న సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని, ఈ ప్రాంతం నుండి రైతులు వ్యవసాయ కూలీలు, మహిళలు కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని, జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల పండ్ల కమిటీ సభ్యులు కాశన్న, కురుమయ్య, పరందాములు, చంద్రయ్య నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బల్మూరులో..



అచ్చంపేట రూరల్‌లో..



తాడూరులో..

పక్కా ఇండ్ల స్థలాలకు భూమిని పరిశీలించిన ఆర్డీవో



నవతెలంగాణ - తిమ్మాజిపేట

పక్క ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు నాగర్కర్నూల్ ఆర్డీవో నాగలక్ష్మి భూమిని పరిశీలించారు. మండలంలోని పరిధిలోని పుల్లగిరి గ్రామ సమీపంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆమె పరిశీలించారు. పక్కా స్థలాలు కోసం అవసరమైన భూమి ఉన్నప్పటికీ సరైన దారి లేదని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టి తీసుకవెళ్లేందుకు పూర్తి వివరాలతో కలెక్టర్‌కు నివేదిక పంపాలని ఆర్డీవో నిర్ణయం తీసుకున్నట్లు ఇన్చార్జి తాసిల్దార్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. సర్వేనెంబర్ 19లో రెండు ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు. వివాదాస్పద పరిస్థితులు ఉన్న ప్రభుత్వ భూముల పరిశీలన చేయడం లేదని అధికారులు తేల్చారు. ఆర్డీతోపాటు ఇన్చార్జి తాసిల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ వీఆర్ఏ యాదగిరి ఉన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన



నవతెలంగాణ -అచ్చంపేట

మండల పరిధిలోని పిరహ్వా టాన్ పల్లి గ్రామంలోని ఆరోగ్య సబ్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం క్షయ వ్యాధి నిర్మూలపై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. క్షయ వ్యాధి నివారణపై ప్రజలు అవగాహన కల్పించుకోవాలని, ఇది ప్రాణాంతకరమైన వ్యాధికాదని కొంచెం అవగాహనతో నివారించుకోవచ్చని సూచించారు. ఎడతెరిపి లేకుండా దగ్గు ఉంటే వెంటనే డాక్టర్లు సంప్రదించి వైద్యం తీసుకోవాలని సూచించారు. వ్యాధుల సీజన్లో గోరువెచ్చని నీరు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ వరలక్ష్మి, గ్రామ సర్పంచ్ శివుడు, సావిత్రి పంచాయితీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బిజినేపల్లి: పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీబీ వ్యాధిపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన ర్యాలీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎన్టిహెచ్ రాజేశ్వర్, ఏఎన్ఎం గజవర్ధనమ్మ, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఆశా కార్యకర్తలు షమీం, పార్వతి, విజయలీల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

27న సర్వసభ్య సమావేశం

సర్వ: మండల కేంద్రంలో ప్రాథమిక పరపతి సహకార సంఘము సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు పీఎసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో 2022లో జరిగినటువంటి లావాదేవీలు, దీర్ఘకాలిక రుణాల వసూలు, పంట రుణాల వడ్డీ వసూలు, 2023 -24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ఆమోదం, సొసైటీ సిబ్బంది రెగ్యులరైజేషన్‌తోపాటు ఇతర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. కాబట్టి ఇట్టి సర్వసభ్య సమావేశానికి ఆయా గ్రామాల రైతులు, సంఘ సభ్యులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, మండల అధికారులు, విద్యావంతులు హాజరు కావాలన్నారు.

మండల సమావేశానికి హాజరయ్యే విధంగా చూడాలి

• జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి

నవతెలంగాణ -కందనలు



జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి తమ కిందిస్థాయి అధికారులను కాకుండా జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక ఎస్‌జేఆర్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన జెడ్పీసమావేశానికి ఆమె అధ్యక్షత వహించగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ మనుచౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మండల సర్వసభ్య సమావేశానికి సంబంధిత శా ఖల నుంచి డివిజన్‌స్థాయి, మండలస్థాయి అధికారులు హాజరు కావడం లేదని, దానివల్ల మండలంలో పరిష్కారం కావాల్సిన సమస్యలు జిల్లాస్థాయికి వస్తు న్నాయన్నారు. అందువల్ల మండల సర్వసభ్య సమావేశాలకు అన్ని శాఖల తరపున అధికారులు హాజరయ్యేవిధంగా చూడాలని సూచించారు. ఈ సర్వసభ్య సమా వేశంలో అతి ముఖ్యమైన ప్రజాసంబంధ శాఖలపై ముందుగా చర్చ చేపట్టారు. వ్యవసాయం, మిషన్ భగీరథ, భూగర్భ జలాలు, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీ ణాభివృద్ధి శాఖ, అటవీ శాఖ, విద్యుత్, మెడికల్ ఆసుపత్రి, విద్య, సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖలపై వాడివేడిగా చర్చించారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మిషన్ భగీ రథ ద్వారా ఇంకా ఎక్కడైన నల్లా కనెక్షన్లు, లైన్లు ఇవ్వని ప్రాంతాల్లో వెంటనే పను లు పూర్తిచేసి ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలో కొన్ని చోట్ల సరిపడా నీరురావడం లేదని, అదేవి ధంగా సాంకేతిక కారణాలతో అచ్చంపేటకు రావా ల్సినంత నీరు రావడం లేద న్నారు. స్పందించిన మిషన్‌భగీరథ ఎస్ఈ వెంకటరమణ వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ శాఖ సమీక్ష సందర్భంగా మాట్లాడుతూ.. సబ్ స్టేషన్ల ఏర్పాటు చాలా ఆలస్యం జరుగుతున్నదని, ఓవర్‌లోడ్ సమస్య లేవనెత్తుతూ విద్యుత్ శాఖ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో ఫోన్ ఇన్ స్పీకర్ పెట్టి మాట్లాడారు. ఏ సమస్య ఉన్న త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటవీశాఖపై సమీక్ష సందర్భంగా అచ్చంపేటలో సమీకృత మార్కెట్ నిర్మాణానికి అటవీ శాఖకు సంబంధించిన పాత భవనాన్ని తొలగించాల్సి ఉందని అందుకు ప్రతిఫలంగా మరోచోట స్థలం కేటాయింపు కానీ లేదా పరిహారం చెలించడం జరుగుతుందన్నారు. ఉమామహేశ్వరం వద్ద చెక్ పోస్ట్ పెట్టడం వల్ల భక్తులకు ఇబ్బందులు కలుగుతుందని అక్కడ చెక్ పోస్ట్ అవసరం లేదన్నారు. చెంచులు ప్రతి సంవత్సరం సలేశ్వరం జాతర 15 రోజులు ఘనంగా జరుపుకుంటారని దానిని ఈసారి రెండు రోజులకు కుదించడం సరికా దన్నారు. చెంచులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకో వాలని అటవీ శాఖ అధికారిని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు అయినప్పటికిని వైద్యసేవలో పెద్దగా మార్పు రాలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. మం జూరైన వైద్యపోస్టులను సకాలంలో భర్తీచేసే ప్రక్రియ నిర్లక్ష్యం చేస్తున్నారని వైద్య అధికా రులను నిలదీశారు. సకాలంలో పోస్టులు భర్తీ చేయక ఉన్న డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ.. ఈ మధ్య కార్డియక్ అరెస్ట్ తో చనిపోతున్న సంఘ టనలు అధికమయ్యాయని అందువల్ల ఆశావర్కర్లు, ఇతర సిబ్బందికి సీపీఆర్ శిక్షణ కార్యక్రమం గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాలని డీఎంహెచ్ వోను కోరారు. చారగొండ మండలంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించి 3 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికి ఇంకా తుది దశకు చేరుకోలేదని ప్రశ్నించారు. మెక్రల లో సైతం ఇంకా పూర్తి కాలేదని ఎప్పటికి పూర్తి చేస్తారని ప్రశ్నించారు. విద్యుత్ సమస్య పై పెద్దకొత్తపల్లి, పదర జెడ్పీటీసీలు సైతం సమస్యను లేవనెత్తారు. పదర జెడ్పీటీసీ రాంబాబు పదర మండలంలో తాగునీరు, విద్యుత్ సమస్యలతో పాటు పోడు భూముల పై ప్రశ్నించారు. సర్వే నెంబర్ 227, 221 లో ఉన్న 546 ఎకరాల భూమి పై మాట్లాడుతూ రెవెన్యూ భూమిని అటవీ శాఖకు అప్పగించినప్పటికిని సాగులో ఉన్న భూమి వదిలి మిగిలిన భూమికి హద్దులు చేసుకోవాలని కోరారు. స్పందించిన కలెక్టర్ త్వరలోనే సర్వే చేస్తారని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ మనుచౌదరి, జెడ్పీ డిప్యూటీ సీఈవోభాగ్యలక్ష్మి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలి

• డీఈవో గోవిందరాజులు



నవతెలంగాణ -కందనూలు

పోషకాహార విలువలతో కూడిన చిరుధాన్యాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఆహారాన్ని తీసుకునేలా ప్రోత్సహించాలని జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు డీఈవో గోవిందరాజులు పత్రికా ప్రకటన ద్వారా సూచించారు. విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలను పారదోలేందుకు చిరుధాన్యాలు దోహదపడతాయని, చిరుధాన్యాల ప్రాముఖ్యత సమతుల్య ఆరోగ్యంగా ఉండటానికి చిరుధాన్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పోషక అభియాన్ పక్షోత్సవాల్లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు వాటి ప్రాముఖ్యతపై ఈ నెల 25న అన్ని పాఠశాలల్లో చిరుధాన్యాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. నిర్వహించిన పోటీల వివరాలు ఫొటోలను జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డికి పంపించాలని సూచించారు. ఆధునిక ప్రపంచంలో ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ మంచి ఆహారానికి దూర మవుతున్నారని, చిరుధాన్యాల అవసరాన్ని వివరించడంతో పాటు పోషక విలువలున్న ఆహారాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య విషయాలను తరగతి గదుల్లో ఎప్పటికప్పుడు గమనిస్తూ పౌష్టిహాకారంపై అవగాహన కల్పించాలన్నారు. బాలికల్లో రక్తహీనత శాతం నివారించడానికి సమతుల ఆహారాన్ని తీసుకునేలా అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కృషి చేయాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యవం తులుగా ఉంటేనే విద్యార్థులు చదువుల పట్ల దృష్టి సారించగలుగుతారని ఆ విధంగా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆరోగ్యాల సమస్యలపై ఆర్ బి ఎస్ సిబ్బందితో పరీక్షించి సరియైన మార్గదర్శన చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామీణ కళలను కాపాడుకుందాం



నవ తెలంగాణ- వెల్దండ

కనుమరుగు అవుతున్న గ్రామీణ కళలను ప్రజలందరూ ఒక్కటై కాపాడుకుందామని చౌదర్ పల్లి ఎంపిటిసి సభ్యులు మోతిలాల్ నాయక్ అన్నారు. శుక్రవారం చౌదర్‌పల్లిలో 2వ రోజు కొనసాగుతున్న ఎల్లమ్మ అట సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులకు రూ. 11 వేల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని మోతిలాల్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వాల ప్రోత్సాహం,ఆదరణ లేక గ్రామీణ ప్రాంతాలలో పురాతన సంస్కృతి, నాగరికత , కళలు అంతరించి పోతున్నాయని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పల్గుతాండ సర్పంచ్ బక్యానాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్‌నాయక్, వెంకటయ్య బాల్ జంగయ్య, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలెం డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం

నవ తెలంగాణ -బిజినాపల్లి

మండలంలోని పాలెంలో శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవ కార్యక్రమంలో శతాధిక కవులతో రాష్ట్రస్థాయి కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ తెలిపారు. పాలెం కళాశాల అక్షర, సాహిత్యానికి చేసిన సేవలు,తెలుగు భాష రక్షణ- మన కర్తవ్యం, ఉగాది పండుగ ప్రాశస్త్యం, కపిలవాయి లింగమూర్తి జీవితం- సాహిత్యంను వస్తువుగా తీసుకొని పద్యం,పాట, కవిత, కీర్తన ప్రక్రియలలో రాయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాల్గొనే కవులు 9491881916 నంబర్ కు ఫోన్ చేసి తమ పేరును నమోదు చేసుకోవాలని, ఈ కవి సమ్మేళనం 26న ఆదివారం కళాశాలలో ఉంటుందని తెలిపారు.

కల్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ

మల్దకల్: లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నిర్మించే నూతన కల్యాణమండప భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. పట్వారి విజయ అరవిందరావు ఆధ్వర్యంలో తన పట్టాభూమి (1.22)లో ఆలయ అర్చకులు రమేష్‌చారి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా అరవిందరావు మాట్లాడుతూ.. దేవాలయానికి వచ్చే భక్తులకు శుభకార్యాలు చేయడానికి విశాలంగా ఉండాలని తనసొంత ఖర్చులతో కల్యాణమండపం నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయం చైర్మన్ ప్రహల్లాదరావు, దీరెంద్ర దాస్, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖరరావు, ఇంజనీర్ మురళి, రామకృష్టారావు, నాగరాజు శర్మ, బాబురావు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేద్రంలో పోషణ్ అభియాన్



నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్‌లో అంగన్వాడీ సెంటర్ ఆధ్వర్యంలో హైస్కూల్ వద్ద విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, పోషణ అభియాన్‌పై కా ర్యక్రమాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ హ్యాండ్‌వాష్‌లపై విద్యార్థులకు పలుసూచనలు నిర్వహిం చారు. వ్యాసరచన పోటీలో గెలు పొందిన విద్యార్థులకు బహు మతులు అం దజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధనుంజయు డు, అంగన్వాడీ టీచర్స్ యశోద, మాణిక్యమ్మ, భాగ్యలక్ష్మి, శ్వేత పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



నవతెలంగాణ- గట్టు

మండలం పరిధిలోని అంతంపల్లిలో పలు అభివృద్ధి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అంతంపల్లి గ్రామంలో శి వాలయం దేవాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ (ఫంక్షన్ హాల్) రూ. 15 లక్షల వ్యయంతో సి సి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు అంతకు ముందు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందు తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, సర్పంచులు, షేఢీక్, చిన్న గోవిందు, చెన్న రాయుడు, సూర్య గౌడ్, బుడ్డన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోని కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శు క్రవారం ఘనంగా స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులు బోధించిన తీరు ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కా ర్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయురాలు శ్వేత, వలింటర్ శేఖర్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

నవ తెలంగాణ - ఊట్కూర్

దివంగులకు ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నగేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఉట్కూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరు ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశ జనాభాలో ఐదుశాతం ఉన్న ది వ్యాం గులు రాజ్యాధికారం లేక అన్ని విధాలుగా నష్టపోతున్నారన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచిన వికలాంగుల గురించి ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన లేదని ఆరోపించారు ప్రభుత్వాలు మారిన దివ్యాంగుల తలరాతలు మారడం లేదని స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు కూడా రాజ్యాధికారం లేక దుర్భర జీవితం గడుపుతున్నారు. దివ్యాంగులు 2018లో తీసుకొచ్చిన నూతన పంచాయతీ రాజ్ చట్టని సవరించి పంచాయతీ లో దివ్యంగులకు కో -ఆప్షన్ నెంబర్లుగా అవకాశం కల్పించాలని చేసిన చట్టం కూడా అమలు కావడం లేదని పేర్కొన్నారు. పంచాయతీ మొదలుకొని మండల పరిషత్, జిల్లా పరిషత్ మున్సిపాలిటీలు కార్పొరేషన్‌లోను ఏళ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. 2016లో వచ్చిన వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులకు ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే చట్టాలు సవరించి ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తిరుపతయ్య, లక్ష్మి హుస్సేన్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

సైనిక్ స్కూల్‌కి ఎంపికైన వెల్దండ విద్యార్థి..

నవ తెలంగాణ- వెల్దండ

మండల కేంద్రానికి చెందిన కున రోహన్ ఇటీవల వెలువడిన సైనిక్ స్కూల్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కారుకొండ సైనిక్ పాఠశాలలో సీటు సాధించాడు. ఉత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించిన రోహన్ ను తల్లిదండ్రులతోపాటు, గ్రామస్తులు అభినందించారు. ఉన్నత చదువులు చ దివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని పలువురు ఆకాంక్షించారు.

జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారాలను ప్రదానం చేసిన ఎంపీపీ



నవతెలంగాణ - గట్టు

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ జె. విజయ్ కుమార్ జాతీయ పంచాయతీ అవార్డు పురస్కారానికి ఎంపికైనా పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలను ప్రశంసాపత్రం, శాలువాతో సన్మానించారు. మండలంలోని 27పంచాయతీలకుగాను 22పంచాయతీలు ఈ పురస్కా రానికి ఎంపిక చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. మండలంలో 27పంచాయతీలకు 22 పంచాయతీలు ఈ పురస్కారానికి ఎంపిక అవడం సంతోషకరమన్నారు. ఈ పురస్కారానికి ఎంపికైనా అయా పంచాయతీ సర్పంచులను ఎంపీటీసీలను పంచాయతీ కార్యదర్శులు అభినందించారు. వైస్‌ఎంపీపీ మేకల సుమతి, ఎంపీడీవో చెన్నయ్య, ఎంపీవో మహేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణయ్య, మండల పశువైద్యాధికారి శ్రీకాంత్, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అయిజ : మండలంలోని 28 పంచాయతీలు ఉండగా వాటిలో 19 పంచా యతీలు ఈ పురస్కారానికి ఎంపిక అవడం సంతోషకరమని ఎంపీడీవో సా యి ప్రకాష్ తెలిపారు. ఈ నేపథ్యంలో మండల పరిషత్ సమావేశంలో జాతీ య పంచాయతీ అవార్డుల ఎంపికైన సందర్భంగా సర్పంచ్‌లకు, పంచాయతీ సెక్ర టరీలకు ఇన్‌చార్జి ఎంపీపీ నాగేశ్వరరెడ్డి హాజరై వారికి ప్రశంసాపత్రం, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీవో నరసింహరెడ్డి పాల్గొన్నారు.

ఉండవల్లి: మనపాడు మండలంలోని జాతీయ పంచాయతీ అవార్డు పుర స్కాల ప్రధాన స్థానంలో భాగంగా జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అవార్డులను ప్రదా నం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన పురస్కార్ అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్పర్సన్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ.. మండలంలోని 16 ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, మండల పంచాయతీరాజ్ అధికారి అంజిరెడ్డి పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి



మల్దకల్: బస్టాండు ఆవరణలో ఈనెల 27న జోగులాంబ గద్వాలకు జనచైతన్య యాత్ర బస్సు జాత రానున్న సందర్భంగా గోడపత్రిక విడుదల చేశారు. బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సంక్షేమం మతసామరస్యం ప్రజా స్వామ్యం సామాజిక న్యాయం కోసం ఈ యాత్ర జరుగుతుందని, ఈ యాత్రలో పాల్గొని భాగస్వాములు కావాలని, జనచైతన్య యాత్ర వస్తుందని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు సామేలు అన్నారు. ఈ కా ర్యక్రమం లో బుచ్చన్న, ఆంజనేయులు, గంగన్న, రసూలు, తిమ్మప్ప, నర్సింహులు, నాగేష్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- తెలకపల్లి :

ఈనెల 28న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి వచ్చే జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సిపిఐఎం అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి 17 నుండి 29 వరకు నిర్వహించే జన చైతన్య యాత్రలు 28న జిల్లాకు వస్తున్నటువంటి జన చైతన్య బస్సు యాత్రకు ప్రజాస్వాములు ప్రజాస్వామిక వాదులు లౌకికవాదులు మేధావులు అధిక సంఖ్యలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు విజయ్‌గౌడ్, సభ్యులు నందిపేట భాస్కర్, బండారు హుస్సేన్ పాల్గొన్నారు.

చౌక ధర దుకాణాల తనిఖీ



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

లబ్ధిదారులు రేషన్ సరుకులను ఎక్కడైనా తీసుకోవచ్చని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పేట మండల పరిధిలోని సింగారం, లింగంపల్లి, మరియు ధన్వాడ మండల కేంద్రాలలో 4606001,4602008,4602003 నెంబర్లు గల చౌక ధర దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు ఎక్కడైనా సరుకులు తీసుకో వచ్చునీ తెలిపారు. షాపులలో నిల్వ ఉన్న బియ్యం ను పరిశీలించారు. స్టాక్ ఎంత మిగిలి ఉంది అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు. లబ్ధిదారులు తమ యొక్క సరుకులను తీసుకుని వెళ్లాలని అన్నారు. కలెక్టర్ తో పాటు సివిల్ సప్లై అధికారి శివప్రసాద్, డిటి కాలప్ప తదితరులు ఉన్నారు.

ఒకటో తేదీన జీతాలు చెల్లించాలి: యూఎస్‌పీసీ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని డిటిఓ కార్యాలయం ముందు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్, డి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కే. శివరాములు, దేవేందర్, పరంధాములు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం, వివిధ రకాల బకాయిలన్నీ సంవత్సరాల తరబడి పెండింగ్లో పెట్టి ఆర్థిక సమస్యలలో కొట్టుమిట్టాడేలా మానసికంగా కృంగిపోయేలా చేస్తుందన్నారు. పిల్లల ఉన్నత చదువులు, ఇంటి నిర్మాణాలు, పెళ్లిళ్ల తదితర అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ డబ్బు సైతం ప్రభుత్వం వాడుకుని సకాలంలో తిరిగి చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయుల పెన్షన్, బెనిఫిట్స్ చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. బకాయిపడిన డిఏ ఏరియర్స్, పిఆర్సి ఏరియర్స్, సెలవు వేతనాలు తదితర బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని అన్నారు. కేటాయించిన బడ్జెట్ ఉన్నప్పటికిని ఎయిడెడ్ ఉపాధ్యాయుల వేతనాలు గత మూడు నెలలుగా చెల్లించడం లేదన్నారు. మార్చి 31 తో ముగుస్తున్న ఆర్థిక సంవత్సరంలో బకాయిలన్నీ చెల్లించకపోతే రాబోవు ఆర్థిక సంవత్సరంలో ఇట్టి బిల్లులు ల్యాప్స్‌అ య్యే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల చివరి వరకు మొత్తం క్లియర్ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో డిటిఓ కార్యాలయ అధికారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కే. బాలాజీ, రెడ్డప్ప, సూర్యచంద్ర, వేణుగోపాల్, మహేందర్ గౌడ్ ,వెంకటేష్, రాజేష్ ,స్పందన, చంద్రశేఖర్, దశరథ్ ,రామకృష్ణ, గజలప్ప పాల్గొన్నారు.

జాతీయ గ్రామపంచాయతీ ఆవార్డుల అందజేత

నవ తెలంగాణ- కొత్తపల్లి

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు జాతీయ గ్రామపంచాయతీ అవార్డులను అందుకోవడానికి కృషి చేయాలని, అందువల్ల గ్రామాల అభివృద్ధి కూడా జరుగుతుందని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2023 కు గాను జాతీయ గ్రామపంచాయతీ అవార్డులను అర్హత పొందిన గ్రామపంచాయతీ సర్పంచులను, సెక్రటరీలను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ జాతీయ అవార్డు ప్రశంసా పత్రాలతో పాటు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉండగా 13 గ్రామపంచాయతీలకు జాతీయ గ్రామపంచాయతీ అవార్డులు వచ్చాయని ,ఇందుకు కృషి చేసిన సర్పంచులను, గ్రామపంచాయతీ సెక్రటరీలను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య ఎంపీ ఓ లక్ష్మణ్, సర్పంచులు ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి ,మానస విష్ణువర్ధన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,ప్రజ్వల విష్ణువర్ధన్ రెడ్డి, రాధమ్మ ,సునీత కృష్ణమాచారి, కృష్ణవేణి రాములు, నాగమ్మ కురుమయ్య, గ్రామ పంచాయతీ సెక్రటరీలు నాగశేషు, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి: ఏడీ

నవతెలంగాణ - తెలకపల్లి

విద్యార్థులు సేవ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏడి బి పుష్పలత అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ శైలజ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. ఈ నెల 24 నుంచి 30 వరకు గ్రామంలో స్వచ్ఛత, గ్రామ పరిశుభ్రత, సమస్యల పరిశీలన, అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త , మాజీ జెడ్పిటిసి ఈదుల నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ చంద్రయ్య ఎంపీటీసీ ఎం లింగమయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ కోసం భూమి పూజ

పెంట్లవెల్లి: మండల పరిధిలోని కొండూరులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మనఊరు- మనబడిలో భాగంగా విద్యార్థులకు తాగునీటి కొరకై వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ గోపాలు, పాఠశాల చైర్మన్ ఎల్ల గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కాంపౌండ్ వాల్, టాయిలెట్ గదులు, కిచెన్ షెడ్డు కట్టుకోవడానికి భూమి పూజ చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్‌నా యుక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ, ఉపా ధ్యాయులు యాదగిరి, వరలక్ష్మి, గ్రామ పెద్దలు సుధాకర్ గౌడ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ- బల్మూరు

మండల కేంద్రానికి చెందిన అశోకు (24) అనే యువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు గురువారం సాయంత్రం పురుగులమందు తాగినట్లు గమనించి అదే రాత్రి అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకువెళ్లగా అక్కడి నుండి నాగర్కర్నూలు జిల్లా కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయమై బాధితులు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు సమాచారం లేదు. మృతి చెందిన యువకుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.

సర్పంచ్‌లకు సన్మానాలు

నవతెలంగాణ -పెంట్లవెల్లి

మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజు గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లకు శాలువాతో సన్మానం చేసి ప్రశంస పత్రాలు అందజేసిన ఎంపీడీవో రామయ్య, ఎంపీ ఓ భరత్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టినందుకు గ్రామాల్లో ఉండే పలు రకాల ప్రభుత్వ శాఖల పని తీరు గ్రామాల అభివృద్ధిని గుర్తించి మండలం లో ని పది గ్రామ పంచాయతీ ల సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శి లకు సన్మానం చేసి ప్రశంసా పత్రాలు అందజేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి సర్పంచ్ సువర్ణమ్మ, జటప్రోలు సర్పంచ్ ఎస్.కె కాజా, కొండూరు సర్పంచ్ గోపాలు, గోవులాపురం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మల్లేశ్వరం సర్పంచ్ నాగరాజు, మాధవ స్వామి నాగర్ లక్ష్మీ దేవమ్మా, తడకల వారి తండా సర్పంచ్ పార్వతమ్మ పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్ కుమార్, దామోదర్ గౌడ్, కిషోర్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా ఎన్నికైన పద్మశాలిలకు శుభాకాంక్షలు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి, వైసిపి పార్టీల నుండి విజయం సాధించిన పద్మశాలి ముద్దుబిడ్డలు పంచుమర్తి అనురాధ, పోతుల సునీతలకు జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు కోట కిషోర్ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం అచ్చంపేటలో జరిగిన యువజనసంఘం ముఖ్య నాయకుల సమావేశంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ మాట్లాడుతూ.. పద్మశాలిలకు ఎమ్మెల్సీలుగా అవకాశమిచ్చిన టీడీపీ, వైసీపీ పార్టీల అధినేతలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన వచ్చే ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు అవకాశమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజనసంఘం శ్రేణులు గంజి రమేష్, కొకల సంతోష్, మాకం రమేష్, గంజి రామకృష్ణ, ఏలే వెంకటేష్, నామాని వెంకటేష్, కర్నాటి సుధాకర్, గంజి రాఘవేందర్ పాల్గొన్నారు.

ఏడేళ్ల పాలనలో మీ అభివృద్ధి ఎక్కడ..?

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్
- 8వ రోజు నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో పలు సమస్యలు వెల్లువ



నవతెలంగాణ- మల్దకల్

గద్వాల రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న నాయకులు ఏడేళ్ల పాలన కొనసాగినప్పటికీ నడిగడ్డ ప్రాంతంలో ఎక్కడ ఏమి అభివృద్ధి జరగలేదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. శు క్రవారం గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఎనిమిదో రోజు జరుగుతున్న నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర గద్వాల మండలం నది అగ్రహారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని పాదయా త్రను ప్రారంభించారు. మండలంలోని వెంకంపేట, తుర్కొనిపల్లి, ముల్కలపల్లి, తెలుగోనిపల్లి, లత్తిపురం, బీరెల్లి గ్రామాల మీదుగా నడిగడ్డ ఆత్మగౌరవ పాద యాత్ర కొనసాగింది. నది అగ్రహారంలో గట్టమ్మ అనే వృద్ధురాలికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేక కొన్ని సంవత్సరాల క్రితం నుండి పూరిగుడిసెలో నివసిస్తున్న ఆ వృద్ధురాలితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి పేద వాళ్లకు ప్రభుత్వం వెంటనే గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయా లని కోరారు. తుర్కోనిపల్లిలో కల్లు దుకాణం వద్ద ఉన్న వృద్ధులతో కాసేపు మాటా మంతి చేశారు. రాబోయే రోజుల్లో బహుజనులు అందరూ ఐకమత్యం కావాలని ఇన్నేళ్ల పాలనలో మన ప్రాంతంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని అనేక రకాలుగా అవమానానికి గురైయ్యామని అన్నారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడేండ్లు దాటిపోయినప్పటికీ నడిగడ్డ ప్రాంతంలో ఏం అభివృద్ధి జరగలేదని మరి పాలకుల ఏం చేస్తున్నారో గ్రామాల్లోకి వచ్చి చూస్తే గ్రామాల పరిస్థితి అర్థమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 3 ఎకరాల భూమి, దళితులకు దళిత బంధు, వృద్ధాప్య, వితంతు, వికలాంగు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఏవని, ఇప్పటివరకు చాలా గ్రామాల్లో పింఛన్లు రాకుండా అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇందులో ప్రభుత్వ విఫలం ఎంత ఉందో అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, నాగేష్, రంగస్వామి, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మల్దకల్ మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్,కార్యదర్శి తిమ్మప్ప, గట్టు మండల ఉపాధ్యక్షుడు దయాకర్,ఆలూరు వెంకట్రాములు, కె.టి.దొడ్డి మండల నాయకులు అంజి, ఏసు, రాము, ఎల్లేష్, ఉపేంద్ర పాల్గొన్నారు.

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



నవ తెలంగాణ -నారాయణ పేట టౌన్

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం నుండి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఆర్డీవో కార్యాలయం నుండి వీర సావర్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటిస్తే పూర్తిగా నయం చేయవచ్చునని అన్నారు. ఈ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు దాని తీవ్రత తగ్గించేందుకు మందులు ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియజేసే శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం 1962న క్షయ వ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసు కోవడం ప్రారంభించిందని అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామ్ మనోహర్ రావు, డాక్టర్ శైలజ, డాక్టర్ బాలాజీ రావు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపు

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి

నవతెలంగాణ -కందనూలు

అర్హులైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు ఏప్రిల్ మొదటి వారం లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అయిన కంటివేలుగు, ఆరోగ్య మహిళ, జి.ఓ 58, 59 , 76, 118 ప్రకారం ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, ఇళ్ల పట్టాల కై సేకరించి ఉన్న ఖాళీ స్థలాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పోడు పట్టాలు, ఎండాకాలం వడగాల్పులు, అగ్ని ప్రమాదాల నివారణ సన్నద్ధత, ఐ.డి.ఓసి. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షల నిర్వహణ,తెలంగాణకు హరితహారం పై కలెక్టర్లు, ఆదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. మున్సిపాలిటీల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు గుర్తించిన ఇళ్ళు కేటాయింపు చేసి ఆన్లైన్ లో వివరాలు అప్లోడ్ చేయాలని ఏప్రిల్ మొదటి వారం లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కంటి వెలుగులో ప్రెస్క్రిప్షన్ అద్దాల పంపిణీ ఎప్పటికప్పుడు జరగాలని సూచించారు. జిల్లాలో పేదలకు ఉచితంగా ఇవ్వడానికి గతంలో సేకరించిన ఇళ్ల స్థలాలు ఆయా మండలాల్లో 69 ఎకరాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదనపు కలెక్టర్ మను చౌదరి, ఆదనపు కలెక్టర్ రెవెన్యూ మోతిలాల్, డిఎఫ్ఓ రోహిత్ గోపిడి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

నవతెలంగాణ - కందనూలు

గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్నటువంటి ఎయిడెడ్ పాఠశాలల జీతాలు, కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ఆర్ కృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పీఆర్సి బకాయిలు, సరెండర్ లీవ్ బిల్లులు, పెన్షనర్ బెనిఫిట్స్ బిల్లులు మొదలగు బిల్లులు మంజూర అయి డిటివోల ద్వారా ఎస్టీఓల ద్వారా ఈ కుబేర్‌కు పంపినప్పటికి ఈ రోజు వరకు జీతాలు క్రెడిట్ కాని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు. అదే విధంగా మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లును కూడా ఇవాళ కాని పరిస్థితిలో ఇవాల రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది. ఎంప్లాయి ఫ్రెండ్లీ గవర్నమెంట్ అన్నటువంటి ఈ ప్రభుత్వం ఉద్యోగస్తుల ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లు అన్నింటిని వారి ఖాతాలో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు వహీద్ ఖాన్, బాలరాజు, తిరుపతయ్య, నెహ్రూ ప్రసాద్, శేషగిరి, కుర్మయ్య, బాలరాజు, సత్యం డిటిఎఫ్ నాయకులు లక్ష్మణ్, చంద్రయ్య, శోభన్ బాబు, టి పి టి ఎఫ్ నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు సన్మానం

నవ తెలంగాణ -ఊట్కూర్

ఉత్తమ గ్రామ పంచాయతీలుగా మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి కొత్తప ల్లి బిజ్వార్ గ్రామాలు ఎన్నికైనట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎన్నికైన గ్రామాల సర్పంచ్‌లకు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ వేణుగోపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

తిమ్మాజీపేట: మండలంలోని ఆవంచలో శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా లక్ష్మారెడ్డి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పురోహితులు కలశపూజ నిర్వహించారు. అదేవిధంగా మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో 108 కళాశాల తో శ్రీవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ - అయిజ

మండలంలోని ఈనెల 26న నిర్వహించే బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళాన్ని విజయవంతం చేయాలని నిర్వహకులు తెలిపారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీచైర్మన్లు, మండలాల ప్రజా ప్రతినిధులు విచ్చేస్తున్నారు.కాబట్టి ఇట్టి కా ర్యక్రమానికి మండల పరిధిలోని అన్ని స్థాయిల చైర్మన్లు, ఎంపీపీ, జెడ్పిటిసి, సర్పంచులు,ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరక్టర్లు, చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ యార్డ్, రైతులు,వివిధ శాఖ డైరెక్టర్లు, బీఆర్ఎస్‌వీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు సకాలంలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ఊట్కూర్: నారాయణపేట జిల్లా విద్యా అభివృద్ధి సాధికారత జిల్లా విద్యా శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆంగ్ల బాషా పదజాల అభివృద్ధి కోసం శుక్రవా రం జిల్లా స్థాయిలో నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనబర్చారు. మండల పరి ధిలోని అవుసలోనిపల్లిలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు పల్లె త్రివేణి, ఆరోతరగతి అమ్మాయి మొదటి స్థానం కరెనర్సపోల్ల మాధురి, ఏడోతరగతి అమ్మాయి రెండోస్థానం కైవసం చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీపరీక్షకు ఎంపికైనందుకు సంతోషంగా ఉందని పాఠశాల ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నారాయణపేట టౌన్: మండల పరిధిలోని కొల్లంపల్లి నల్లగుట్ట తండా నివాసి ఏ. సురేష్ (23) విద్యారతలు ఇంటర్మీడియట్ వరకు చదివి వ్యవసాయం చేసుకుంటూ ఇంటి దగ్గరనే జీవనోపాధి సాగించే అతను తన నోటి పళ్ళు ఉబ్బెత్తుగా ఉన్నాయని అట్టి విషయం తల్లిదండ్రులతో చెప్పి బాధపడుతూ తన పళ్ళకు మచ్చ వచ్చిందని అంద విహీనంగా కనబడుతున్నానని బాధపడుతూ ఈనెల 23న రాత్రి సమయంలో పురుగుల మందు సేవించాడు. అది గమనిం చిన కుటుంబ సభ్యులు పేట జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 24న తెల్లవారుజామున 5 గంటల సమయంలో చనిపోయినట్లు మృతుడి తండ్రి రాగ్యా నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.